---

నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది.. కన్నుల్లో నీరు తుడిచి కమ్మటి కల ఇచ్చింది.. ||2||

రమ్యంగా కుటీరాన రంగవల్లులల్లింది దీనురాలి గూటిలోన దీపంగా వెలిగింది ||2||

శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి నిలిపింది ||2||

ఆకు రాలు అడవికి ఒక ఆమని దయ చేసింది || నిదురించే ||

విఫలమైన నా కోర్కెలు వేలాడే గుమ్మంలో ఆశల అడుగులు వినపడి అంతలో పోయాయి ||2||

కొమ్మల్లో పక్షుల్లారా గగనంలో మబ్బుల్లారా నది దోచుకు పోతున్న నావను ఆపండి

రేవు బావురుమంటోందని నావకు చెప్పండి నావకు చెప్పండి

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy